20-3-1994 శుక్రవారం, 12 పేజీలు సంపుటి: 65 సంచిక: 12, విడిప్రతి: రు. 2.00 ఖ

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవిత ప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నిర్మల డీలక్స్ వక్కపొడి

మ్యారేజి సీజన్‌కు గాను ప్రతి కిలోకు 100 గ్రాముల డీలక్స్ వక్కపొడి మార్చి 30 వరకు ఫ్రీగా ఇవ్వబడును. అడిగి తీసుకోండి.

నిర్మల వక్కపొడి

టి.వి.ఎస్. కళ్యాణసదన్ ఎదురుగా
నెల్లూరు - 1. ఫోన్: 24796

## వైఎస్‌పై చర్య తీసుకునే బాధ్యత పివి తనకే వదలి పెట్టినా...

# అంతటి సత్తా కోట్లకు వుందా?

కొండ నాలుకకి మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుంది ప్రస్తుతం ముఖ్యమంత్రి పరిస్థితి. డాక్టర్



వై.ఎస్.రాజశేఖర రెడ్డిపై క్రమశిక్షణా చర్య తీసుకోవాల్సిందిగా ప్రధానమంత్రికి రాయబారం పంపితే ఆయనేమో తెలివిగా బంతిని తిరిగి కోట్ల కోర్టులోనే వేశారు. దీంతో వై.ఎస్.పై చర్య తీసుకునే పూర్తి బాధ్యత కోట్ల వారిపైనే పడింది. తన చేతికి మట్టి అంటుకోకుండా అధిష్టానం మీద నెపం తోసేద్దామనుకున్న వ్యూహం బెడిసి కొట్టడంతో ముఖ్యమంత్రి ఇరకాటంలో పడ్డారు. వై.ఎస్. మీద చర్య తీసుకోవాలని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరుల సంతకాలతో ప్రధానికి వినతి పత్రం అందజేశారు. అయితే వై.ఎస్.పై చర్య తీసుకునే బాధ్యత తనపై పడ్తుందన్న విషయం ఆయన ఊహించలేదు. ఇప్పుడు వై.ఎస్.పై చర్య తీసుకోవాలా ?వద్దా? చర్య తీసుకోకపోతే వై.ఎస్. మళ్లీ రెచ్చిపోతారు. పోనీ నయానా భయానా వై.ఎస్.కు నచ్చచెబుదామంటే ఆ పరిస్థితి దాటిపోయింది. మంత్రుల సంతకాలు చేయించి నానా హంగామా చేశాక ఇప్పుడు వెనక్కు తగ్గితే

**చర్య తీసుకుంటే రాయలసీమలో నెగ్గుకు రావడం అసాధ్యమౌతుంది; తీసుకోకుంటే పరువు పోతుంది; పివి ఆంతర్యం ఏమిటో అసలు తెలియడం లేదు; ముఖ్యమంత్రి ఇరకాటంలో పడిపోయాడు!**

బాగుంటుందా? అటువంటి సంశయం వద్దని మంత్రులంతా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తున్నారు. అయిందేదో అయింది. వై.ఎస్.పై క్రమశిక్షణ కత్తి పడాల్సిందేనని మంత్రులంతా పోరు పెడ్తున్నారు. మరోవైపు నుంచి ఎంపిలు ద్రోణంరాజు సత్యనారాయణ, చొక్కారావు ప్రభృతులు "తొందర పడవద్ద"ని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. వై.ఎస్.కు కోట్ల వారికి మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎంపిలు విఫల యత్నం చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఎటూ తేల్చుకోలేక ఢిల్లీకి వెళ్లి ప్రధానితో మాట్లాడాలని నిర్ణయించుకొని సోమవారం నాడు ఢిల్లీ బయలుదేరే కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. ఎందువల్లనో తిరిగి ఢిల్లీ పర్యటనను ఆ రోజు ముగించుకున్నారు. వై.ఎస్.పై తొందరపడి చర్య తీసుకోకుండా మరి కొంత వ్యవధి ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చినట్లున్నారు ముఖ్యమంత్రి. అయితే వై.ఎస్. వర్గం వైఖరి మాత్రం కోట్లతో 'ఢీ'కొనే విషయంలో వెనక్కు తగ్గేట్లు కనబడటం లేదు. ముఖ్యమంత్రి 'కుల'పెద్దగా వ్యవహరిస్తూ పార్టీకి ఇతర కులాల వారిని దూరం చేస్తున్నారని, ముఖ్యమంత్రి తక్షణం రాజీనామా చేయాలని పదిమంది ఎమ్మెల్యేలు ఇచ్చిన అల్టిమేటం విషయంలో పునరాలోచించే ప్రశ్నే లేదని వారంటున్నారు. కోట్ల గద్దె దిగేవరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామని వై.ఎస్. వర్గీయులు అంటున్నారు. వై.ఎస్. మీద క్రమశిక్షణ చర్య తీసుకుంటే ప్రాంతీయ పార్టీ పెడ్తామని వై.ఎస్. తండ్రి రాజారెడ్డి ప్రకటించారు. ఎన్నికలు దగ్గరపడ్తున్న తరుణంలో వై.ఎస్. గనుక చీలిక తీస్తే రాష్ట్ర కాంగ్రెస్ గతేమిటి? ఒక పక్క కాపు కులస్థులు ముఖ్యమంత్రికి



వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. కాపుల్లో వై.ఎస్.కు చెప్పుకో దగినంత ఫాలోయింగ్ వుంది. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కూడా వై.ఎస్.కు సన్నిహితుడు. ఒకవేళ వై.ఎస్. ప్రాంతీయ పార్టీ పెట్టడమంటూ జరిగితే కాపులు అటు పక్కకు మొగ్గే అవకాశం లేకపోలేదు. మే నెలలో కర్నూలు లోక్‌సభ ఉప ఎన్నిక జరగాల్సి వుంది. కొడుకుని ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న ముఖ్యమంత్రి చిరకాల కోరికపై వై.ఎస్. ప్రభావం పడక మానదు కదా? మరో పక్క సొంత జిల్లాలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు కె.ఇ. కృష్ణమూర్తి, బుడ్డా వెంగళరెడ్డి కత్తులు దూస్తున్నారు. కె.ఇ.కి వై.ఎస్.కు మధ్య మంచి దోస్తీ

కొరవ 8 పేజీలో







* ప్రియదర్శినివారు స్లాగ్ సిమెంట్ ఉత్పత్తి చేయడంలేదు!

Priyadarshini Cement Ltd.
RAJBHAVAN ROAD, HYDERABAD-500 482

# కార్యకర్తల అండతో గెల్చే వాడే అభ్యర్థి!

19 తేదీ ఇందిరా భవన్. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి రాకను పురస్కరించుకొని కార్యకర్తలతో కిటకిటలాడి పోయింది. ఉత్సాహం పురకలెత్తే యువకులతో ఒకవైపు; ఇంత వరకు ఎప్పుడూరానంత మంది మహిళలతో మరోవైపు నిండిపోయింది. నాయకుల ఉపన్యాసాలు వినను కిటికీల ప్రక్కన కూడా స్థలం లేనంత జాస్తిగా కార్యకర్తలు తరలి వచ్చారు. కార్యకర్తలకే పార్టీలో పెద్ద పీట వేయాలని జనార్దనరెడ్డి గారు ఢిల్లీలో సమర్పించిన నివేదికే ఈ ఉత్సాహానికి కారణమేమో!

సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీని పునర్నిర్మించు కోవాల్సిన పరిస్థితి ఎప్పుడి పుండిప్పుడు; ధన ప్రవాహం ఎక్కువై పోయింది. కార్యకర్తలు డబ్బులు వేసుకొని గెలిపించిన అభ్యర్థే నిజమైన నాయకుడన్నారాయన.

పుంటదన్నారు. ఆరునెలల విరామం తరువాత ఇందిరాభవన్‌కు వచ్చిన శ్రీ జనార్దనరెడ్డి వెల్లువలా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఏకబిగిన గంటా పదినిమిషాలు అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ విశేషాలను

## ధనబలం పై ఆనం సంజీవ రెడ్డి ఆగ్రహం

నెల్లూరు టెలిఫోన్‌ల నరకం, షుగర్ ఫ్యాక్టరీ బూడిద, విద్యుత్ కోతలపై ఆ శాఖాధికారులపై మండిపడి ఆపైన చల్లబడ్డారు. ఇళ్లమంత్రి శ్రీ పసల పెంచలయ్య మాట్లాడుతూ కుల పార్టీలు నీటి బుడగలని, వాటి ప్రభావం రాబోయే ఎన్నికల్లో

వివరించారు. పార్టీ యాక్షన్ ప్లాన్, డంకెల్ ప్రతిపాదనలు సరళీకృత ఆర్థిక విధానాలను కార్యకర్తలకు సులభమైన రీతిలో చెప్పారాయన. బహుళ సంఖ్యలో యువకులు, మహిళలు కనపడు తున్నారు. మరి పార్టీలోని వృద్ధులు ఏమైనట్లని చమత్కరించి

మాట్లాడడం మొదలెట్టారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రవేశ పెట్టిన సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రధానమంత్రి పివి నరసింహారావు పటిష్ఠంగా అమలు పరుస్తున్నారు. దీనివల్ల దేశ స్థితిగతులు మెరుగై ఇతర దేశాలు మన దేశానికి అప్పులివ్వను ముందుకొస్తున్నాయన్నారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం 16.7 శాతం నుండి 8.5 శాతానికి తగ్గిపోయింది ప్రతిపక్షాలు ఈ ప్రగతిదాయక విధానానికి మద్దతు పలకడం మాని అలవాటుగా విమర్శించడం తగదన్నారాయన.

అంతర్జాతీయ వ్యాపారం కోసమే గాట్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. పొరుగున వున్న పాకిస్తాన్ ఈ మధ్య రెచ్చిపోయే విధంగా ప్రవర్తించిన ధోరణికి జెనీవాలో బ్రేకులు వేయడం జరిగింది. గత సంవత్సరం తాను మానవ హక్కుల సమావేశంలో పాల్గొన్నప్పుడు ప్రపంచ ముస్లిం దేశాల ప్రతినిధులకు పాకిస్తాన్‌లో కన్నా ముస్లింలు

## కిటకిటలాడిన కాంగ్రెస్ సభ

ఎక్కువగా భారతదేశంలోనే నివసిస్తున్నారన్న సంగతి వివరించి చెప్పిన విషయం గుర్తుకు తెచ్చారు. రాజస్థాన్‌లో పార్టీ ఫిరాయించిన 23 మంది జనతాదళ్ అభ్యర్థులకు కాంగ్రెస్ టిక్కెట్లివ్వడం, 36 చోట్ల నాయకుల బంధువర్గం పోటీ చేయడం వల్ల ఓటమి అనివార్యమైంది. ఆంధ్రప్రదేశ్‌లో బిసి నాయకుడు ముఖ్యమంత్రి కావాలన్న ఆలోచన సరియైనదే; కాని ఆ ఆలోచన కులాల సంఘాల నుండిగాక పార్టీ ఆలోచనల నుండి రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 30 వేల కోట్లు కేటాయించడమేకాక, పంచాయితీ రాజ్‌బిల్లు, ప్రధానిరోజ్‌గార్ యోజన, మంచినీటి పథకాలకు వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నట్లుచెప్పారు.

హెచ్‌ఎన్ బహుగుణ కమ్యూనికేషన్ల మంత్రిగా వున్నప్పుడు నెల్లూరులో తిక్కన దూరవాణి భవనాన్ని తన అభ్యర్థన మేరకు మంజూరుచేశారని అదే విధంగా ఇప్పటి మంత్రి సుఖ్‌రాం కూడా ఏప్రిల్ నెలాఖరు కల్లా ఎక్ఛేంజ్ మార్పిడి కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చారని వివరించారు. పార్టీ ప్రతిష్టపెంచే పనిలో భాగంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియ నెల్లూరు జిల్లాలోనే శ్రీకారం చుట్టమని డిసిసి అధ్యక్షుడికి సూచించారు. సమావేశంలో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎఐసిసి సభ్యులు పద్మనాభరెడ్డి, ఎమ్మెల్యే పత్రా ప్రకాశరావు, మాజీ ఎంపి గౌసమొహిద్దీన్, డిసిఎంఎస్ రమణయ్య నాయుడు, దేవకుమార్ రెడ్డి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది, దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.



జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. [illegible]
అర్థ సంవత్సర చందా [illegible]
విడి ప్రతి రూ. 2



15 KVA
Generator Set
FOR SALE
for details contact
Krishna Reddy
Phone: 24160, 23256

# నెల్లూరు బుచ్చిరెడ్డిపాళెం విశేషములు

## జనార్దన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి 30 తేది నెల్లూరు వస్తారు. 31 తేది, బావమరిది కుమార్తె వివాహానికి ఆయనే పెళ్లి పెద్ద. తిరుగు ప్రయాణం ఇంకా ఖరారు కాలేదు.

## రంగడి తిరునాళ్లు

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి తిరునాళ్లు 23 తేది నుంచి జరుగుతోంది. 27 తేది గరుడసేవ, 28 కళ్యాణం, 29 తేది తేరు.

నెల్లూరీయులందరినీ హార్దికంగా ఆహ్వానిస్తున్నారు ధర్మకర్తల మండలి సభ్యులు.


**BABBAGE INSTITUTE OF INFORMATION TECHNOLOGY**

**B.I.I.T**

Opp: Saibaba Mandir,
NELLORE - 524 001. Ph: 29505

We offer the following Computer Courses:

1. DOE Accredited - 'O' Level Programme.
2. Post Graduate Diploma in Computer Science.
3. Diploma in Software Application (commercial)
4. Individual Courses:
Basic, Cobol, Pascal Programming, Ms-DOS Operating System, Word processing, dBASE III or IV, Data Entry Operation.
5. Advanced Courses:
Local Area Network (LAN), "C" & UNIX, CAD, RDBMS (oracle), DTP.

**ADMISSIONS STARTED**

**Classes will be commened on the 6th of April**


## ఇంజనీరింగ్‌లో రాపూరు విద్యార్థి ప్రతిభ

రాపూరుకు చెందిన శ్రీ గోరదూరు ప్రదీప్ రెడ్డి బెంగుళూరులోని "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్" సంస్థ నుంచి సెనేట్ కమెండేషన్ అవార్డు స్వీకరించారు.



అత్యంత అరుదైన అపురూపమైన, గర్వించదగిన అవార్డు స్వీకరణ ఇది. ప్రదీప్ రెడ్డి ఈ సంస్థలో ఎయిరోస్పేస్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ఉత్తీర్ణుడయ్యాడు. ఇన్‌స్టిట్యూట్‌లో ఈ ఎయిరో స్పేస్ విభాగం ప్రారంభించి 52 ఏళ్లయితే ఇప్పటి వరకు ఎవరూ ఆ అవార్డుకు అర్హత సాధించలేక పోయారట. పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో అసాధరణ ప్రతిభ చూపి, అన్ని సబ్జెక్టులలో 98 శాతం సగటు మార్కులు సాధించిన విద్యార్థులకే ఈ అవార్డు లభిస్తుంది. ఐదున్నర దశాబ్దాలలో ఎవరూ సాధించలేని ఆ ఘనవిజయాన్ని ప్రదీప్ రెడ్డి సాధించాడు. కేవలం పిజి కోర్సులకు, పరిశోధనకు పరిమితమైన ఈ ఇన్‌స్టిట్యూట్, ఐఐటిల కంటె విశిష్టమైనది. సర్ సివి రామన్ వంటి విశ్వవిఖ్యాత శాస్త్రవేత్తలను తయారు చేసిన ఘనత దీనికుంది.

ప్రదీప్ రెడ్డి మహిమ్మలూరా పురంకు చెందిన శ్రీ బి. మల్లారెడ్డి కుమారుడు. ఆయనిప్పుడు రాపూరులో తెలుగు గంగ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. సరస్వతీ పుత్రుడనదగిన, ప్రతిభావంతుడైన కుమారుణ్ని కల్గిన మల్లారెడ్డి ఎంతటి భాగ్యశీలి?

ఆ విద్యార్థికి, అతణ్ని కన్న తల్లిదండ్రులకు జమీన్‌రైతు మనః పూర్వక అభినందన లందజేస్తున్నది.

## సనాతన వేదాంత సభలు

ఇఫ్కో ఛైర్మన్ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి గారు ఒక బృహత్ ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టారు. నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణంలో 27, 28, 29 తేదులలో సనాతన వేదాంత జ్ఞాన సభలు నిర్వహిస్తున్నారు. చాలా పెద్ద కార్యక్రమమిది. దేశమంతటికీ చెందిన 100 మంది పీఠాధిపతులు, ఆశ్రమాధిపతులు, ఇతర ఆధ్యాత్మిక భాషకులు ఇందులో పాల్గొంటున్నారు. వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ విద్యానందగిరి స్వాముల వారు, శుకబ్రహ్మాశ్రమాధిపతి శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వామి సభలకు నేతృత్వం వహిస్తున్నారు.

ఆధ్యాత్మిక భావన కల్గిన వారికి పసందైన జ్ఞాన విందు ఈ కార్యక్రమం; అందర్నీ సాదరంగా పిలుస్తున్నారు రామచంద్రా రెడ్డి గారు.

## రేవూరు స్కూలు- హెడ్మాష్టర్ వివరణ


అనంతసాగరం మండలం రేవూరు జిప్రప హై స్కూలులో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పెద్ద కుంభకోణం జరుగుతున్నదని గతవారం మేము వ్రాసిన వార్త పై ఆ స్కూలు హెడ్మాష్టరు శ్రీ ఎం.

కొరవ 7 పేజీలో


**నవభారత్ వుడ్ మరియు అల్యూమినియం డెకొరేటర్స్**

W 20/119, మెక్లిన్స్ రోడ్డు-
కోటమిట్ట
కరెంటు ఆఫీసు దగ్గరలో,
నెల్లూరు.

అన్ని రకముల వుడన్ ఫర్నిచర్, అల్యూమినియం డోర్స్, విండోస్, స్టెయిర్ కేస్, అల్యూమినియం సీలింగ్ మొదలగునవి తక్కువ ధరలో సకాలంలో అందంగా చేసి ఇవ్వబడును.



యం.డి.బాబు,
ప్రొప్రయిటర్



ఓం తత్సత్ ఓం

# 68 వ శ్రీ సనాతన వేదాన్త జ్ఞాన సభ

**ఆహ్వానం**

నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో మార్చి 27, 28, 29 తేదీలలో
ప్రతిదినము : ఉ. 8-00 -11గంట. వరకు - మధ్యాహ్నం : 3-00నుండి 7-00 వరకు
షుమారు 70 మంది ఆశ్రమాధిపతులు ఉపన్యసింతురు

సభా సంస్థాపకులు మహర్షి సద్గురు శ్రీశ్రీశ్రీ మళయాళ స్వాములవారు
సభా సంచాలకులు : శ్రీశ్రీశ్రీ విద్యానందగిరి స్వాములవారు, శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతులు- ఏర్పేడు
సభాధ్యక్షులు:శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు, శ్రీ శుకబ్రహ్మాశ్రమాధిపతులు-శ్రీకాళహస్తి

కొండా బలరామిరెడ్డి
కార్యదర్శి

పెళ్లకూరు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ ఇఫ్కో
ఆహ్వాన సంఘాధ్యక్షులు

మరియు ఆహ్వాన సంఘసభ్యులు

అందరూ ఆహ్వానితులే

TEACHING HEALING CARING RESEARCH

# శుభాకాంక్షలు

విదేశాల్లో ఉన్నత విద్యను పూర్తి చేసుకొని, మా

## డాక్టర్ జెట్టి ప్రమోద్ రెడ్డి,

M.B.B.S., D.D.S. (England)

నెల్లూరు, శంకరాగ్రహారం, రామచంద్రా రెడ్డి ఆస్పత్రి వీధిలో

తన స్వంత హాస్పిటల్

Merrell Dow

# పద్మావతి స్కిన్ క్లినిక్



27.3.94 తేది ఆదివారం ఉదయం 11 గంటలకు
ప్రారంభిస్తున్న శుభసందర్భంలో మా హృదయ
పూర్వక సంతోషాన్ని తెలుపుతూ,
వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నాము.

- చిట్టమూరు చంద్రశేఖరరెడ్డి - రుక్మిణమ్మ, కోవూరు
- జెట్టి కృష్ణారెడ్డి - పద్మావతమ్మ
- జెట్టి కామాక్షి - మేఘన

FACILITIES AVILALABLE AT PADMAVATHI SKIN CLINIC

* Electro Cauterisation
* Cryo Surgery
* Woods Lamp
* Comedone Extraction
* Urine Analysis & Complete Blood Analysis
* KOH Wet mount strain for Fungus
* TZANCK Smear for PEMPHIGUS & HERPES
* Skin Biopsy (Punch Biopsy)
* Allergy Tests (Patch Testing)
* Patient Education through Audio Visual Aids


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Navagara Paper Products (India) Ltd.,